ఆమె ఆగిపోయింది. ఎఱ్ఱగా కళ్ళు విప్పింది. 'పడిపోతున్నా' అని మేడవిరిగిపోగా ప్రియుడు పడిపోయాడు. 'నాథా!' పరుగెట్టింది. 'నాథా.......' అని గట్టిగా అరచి తేరిపార చూసింది. నక్షత్రాలవెల్లు చూసింది. ఆమెకు భయమెక్కువైపోయింది. శివరాత్రి తన్ను పిలుస్తున్నట్లు ఆమె కనిపించింది. తన భర్త పడి పోవడం, ఇల్లు కూలిపోవడం, ఆమెకు గుండెలు బ్రద్దలైపోయాయి. చెంపకాయకొట్టి మిఠాయి పెట్టినట్లుగా తెల్లవారిపోయింది. ఆమె అత్తవారింటివద్దనుండి తంతివార్త వచ్చింది. వెంటనే ఆమెను రమ్మని. అందులోని వార్త. బ్రద్దలౌతూన్న ఆమె గుండెల్లో గునపపుపోటువేసి దాన్నింకా బ్రద్దలకొట్టుతూన్నట్లయిందామెకు. భర్తను చూడాలని ఆమెకు ఆరాటం-ఇల్లు దగ్గఱ పడుతూన్న కొద్దీ ఎక్కువైపోయింది. తీరా చూసే టప్పటికి ఆమె గుండెలు బ్రద్దలైపోతాయేమో ననిపిస్తూ వుంది. మేడమెట్లులొక్కొక్కటీ ఎక్కుతూంది. ఎవరి హృదయం మీదనో అడుగులు వేస్తూన్నట్లుగా ఆమెకనిపించింది. అంతా నిశ్శబ్దం ఆ గదిలో చొరబడింది. అక్కడ చుట్టూ గుమస్తా, డాక్టరు, బంట్రోతు నిలబడి వున్నారు. సగం చచ్చిపోయింది. గబగబా పరుగెట్టింది. మబ్బు కమ్మిన కళ్ళతో చూస్తూ వుంది. ఒక్కసారి ఎదుటనున్న మంచంమీద చేతులు చాచి 'మనో—....' అంది. ప్రాణంలేని జీవి పలకడం ఎట్లు? 'మనోహరా.........' అతనిలో ఆమెకు చలనమేమీ కన్పించలేదు. ఒక్కసారి చేతులార కదిపింది. 'ఏమయింది..........మనో.........నన్ను చంపేసావా?' 'పాముకరచి చచ్చిపోయారు' అన్నాడు గుమస్తా. 'పాము కరచిందా? భగవంతుడా! ఇంత అన్యాయం నీకెందుకు? నేను పచ్చని ముఖంతో కన్పించడం నీకిష్టంలేదూ? నీకు దయలేదా? మనో.... నాతో మాట్లాడవా? నామాట వినేవారులేరా? అలా అయితే నేను నిన్నే చేరుకుంటాను'. 'అమ్మా అలా అనగూడదమ్మా' అని గుమస్తా అన్నాడు. రాధ మాట్లాడలేదు. ఆమెకు ఆ పిచ్చుక, దాని మొగుడు చచ్చిపోవడం....అది ఇంకోదానితో వెళ్ళిపోవడం కన్పించాయి. భయపడిపోయింది. బ్రతికివుంటే తన జీవితంకూడా అంతే అవుతుందని హడలిపోయింది. నేనా వచ్చేకలా చేయను........నాకే ప్రపంచమెక్కడలేదు. నా భర్తే నాకు కావాలి' అంటూ మనో.... నేనూ వస్తా.......నేనూ వస్తాను మనో....' అని అతనిమీద వొరిగిపోయింది.

ఆ విధంగా ఆమె ప్రాణాలు ప్రేమార్పణాయి

# మోసం

★

శ్రీ వుయ్యూరు వెంకటరామిరెడ్డి.

★

కావమ్మకు పదహారేళ్ళు నిండక మునుపే తలిదండ్రులు గతించినా భర్త వెంకటేశ్వరరావు ఆర్జనపరుడు కాబట్టి ముచ్చటలకు లోటులేకుండా చేసేవాడు. మందంగానూ నాజూకుగాను ఆమె నడుస్తూ వుంటే ఎవరివైపు చూస్తున్నదో తెలీనంత మజాగా వుండేది. అందరూ ముగ్ధులైపోయేవారు.

బందరులో బీచిగాలిని పీల్చడానికి వచ్చే యువకులలో మధుసూధనరావు కేవలం కావమ్మకోసమే అన్నట్టు ఆమె తరుచూ విహరించే స్థలాలదగ్గర కాచి ఆమెతో సరిగ్గా నడచేవాడు. మధు అందమైనవాడు. రౌడీ. స్త్రీచూపులలోనే అతడు ఆస్త్రీ మంచిదో చెడ్డదో చెప్పేశేవాడు. కావమ్మ అతన్ని చాలాసార్లు చూచింది. ఆ చూపులలో తృణీకరణంలేదు.

కొంచెం కవ్వించినలాగుంది. అంతే!

కనుచీకటి పడుతూవుంది. కావమ్మ ఇంటికి పోదామనుకుంటూంది. భర్త ఆఫీసు నుంచి ఏమోకాని బీచికి మామూలుగా రాలేదు.

ఇంటికి పోయివుంటాడనుకుంది. పక్కనే నడుస్తూవున్న మధు ఆమెను తాకేడు. విడిన ఆమె పెదిమలను అతని పెదిమలు తాకినై. ఆమె నోరు మూసుకుపోయింది.

"అలా అనవద్దు. మన ప్రేమ మనకు సర్వం."

"పని సంపాదించేవరకూ ఇవి అమ్మితే వచ్చే డబ్బు చాలును. అనుమానించక అమ్మేసెయ్యి."

అయిష్టంగా అందుకున్నాడు.

సాయంత్రం అయింది.

వెళ్ళినవాడు తిరిగి రాలేదు.

వారం గడిచింది. ఆమెకు తిండిలేదు.

ఆమె హృదయం జల్లుమంది. మగవాడిని నమ్మకూడదనుకుంది. పాపజీవితంపై ఆమెకుపోయింది. రెండు నెలలు గడిచాయి. ఆమె స్థిరసంకల్ప అయింది.

ఒక్కనాటిఆమెతో కాలక్షేపానికి నూరురూపాయిలు యివ్వాలి. ఆమెకు డబ్బు లోటులేదు. అంతా డబ్బే—కామెర్లు అయినవాడికి ప్రపంచము పచ్చగా కనపడ్డట్టు.

బోలెడు డబ్బు గడించింది కాని!

సుఖం...................శూన్యం.

భ్రష్టులైనవాళ్ళకి సుఖమెక్కడ.

పాపాన్ని తనకు మప్పిన మద్రాసును విడిచి విశాఖపట్టణం చేరుకుంది. ఆమె దాతృత్వము వూరంతా నిండింది. ఆమె ఎవరోనని తలచారు. ఆమె ఒకనాడు పెర్రియాసుపత్రి చూడడానికి పోయింది. అమతి భ్రమణాలయము చూస్తూవుండగా ఆమె మతి చలించింది.

మద్రాసు.

కావమ్మకు అంతా కొత్తలోకం. మధు ఆమెకు సహాయం.

"కావమ్మా! డబ్బు అయిపోయింది."

"నాదగ్గర నగలున్నాయి."

వెర్రివాళ్ళల ఒకడు "నువ్వు నా భార్యలా వున్నావు" అని ఆమెను చూచి ఏడ్చేడు.

ఆమె నవ్వింది. అంతేకాని తనకొరకు వెదకి వెదకి వెర్రివాడైన భర్త అని ఆమె